మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం
29 సెప్టెంబర్ 2026

పేజీలు : 4

@mvaartanews

www.mivaartanews.com


# ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు.



- సామాన్యుడిలా బల్లపై కూర్చొని టీ తాగిన డిప్యూటీ సీఎం.
- ముదిగొండ టీ స్టాల్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు.

**ఖమ్మం సెప్టెంబర్ 27 మీ వార్త ప్రతినిధి:** అధికార గర్వం లేని ఆత్మీయత, ప్రజా నాయకుడికి ఉండాల్సిన నిజమైన నిరాడంబరత ముదిగొండ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కృతమైంది. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన హోదాను పక్కనబెట్టి, అత్యంత సాధారణ మానవుడిలా ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజల మధ్యన గడిపారు.?ముదిగొండ సెంటర్‌లోని 'నీల్ కమల్ టీ స్టాల్ వద్ద కాన్వాయ్‌ను ఆపిన డిప్యూటీ సీఎం, అక్కడ ఉన్న బల్లపై కూర్చొని ప్రశాంతంగా టీ తాగారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా తమ ముందుకు వచ్చి సామాన్యుడిలా టీ తాగుతుండడం చూసి స్థానికులు, ప్రయాణికులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. ఆయనను చూసేందుకు, మాట్లాడేందుకు జనం పోటీ పడగా, యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ భట్టి విక్రమార్క అందరి మనస్సులను గెలుచుకున్నారు.?ప్రజా సంక్షేమంపై ప్రత్యక్ష ఆరా ?టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారి బానోతు రాంజీ, కూరగాయల వ్యాపారి నరసమ్మలను పలకరించి, ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయం అడిగారు. సార్, మునుపటి కంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అని నరసమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, విస్తరణలో ఇండ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తేగా,ఎవరూ ఆందోళన చెందవద్దు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున ఇండ్లు ఇస్తాం అని భరోసా ఇచ్చారు.??రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే పల్లె నాగభూషణంను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పలకరించి కులవృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నానని, ఆర్థిక సహకారం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరగా... ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట రాజీవ్ యువ వికాసం కింద రూ. లక్ష వరకు రుణ సహాయం అందిస్తామని మాట ఇచ్చారు. ?వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండ్రోటి యశోద అనే నిరుపేద మహిళ ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న కష్టాలను వివరించగా, తక్షణమే స్పందించిన డిప్యూటీ



సీఎం రాబోయే ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు.??అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ ?అనంతరం ముదిగొండలో రూపుదిద్దుకుంటున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దానితో పాటు పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఒకే రోజు నియోజకవర్గ అభివృద్ధి పనులను సమీక్షిస్తూనే, మరోవైపు సామాన్య ప్రజల కష్టాలను ఆలకించి అక్కడికక్కడే పరిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు..

# సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలి.

- ప్రజావాణిలో దానవాయిపేట గ్రామస్తుల వినతి.

**చర్ల సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దానవాయిపేట గ్రామంలో సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దానవాయిపేట గ్రామంలో సుమారు 20 సంవత్సరాలుగా ప్రతి రెండేళ్లకోసారి సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ జాతరకు చుట్టుపక్కల మారుమూల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. జాతరకు భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రదేశం సరిపోవడం లేదని, భవిష్యత్తులో జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్థలం అవసరమని గ్రామస్తులు తెలిపారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను పరిరక్షించేలా ఆర్. కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని గుర్తించి సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల గద్దెలు, ఆలయ నిర్మాణానికి కేటాయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు పాల్గొని గ్రామస్తులకు మద్దతు తెలిపారు. ప్రజావాణి అధికారులు, చర్ల వీ=గా, వీుణాలకు వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భూమిని పరిశీలించి ఆలయ నిర్మాణానికి





కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎకార్యక్రమంలో దానవాయిపేటకు చెందిన రూంజా రాజా, వార్డు సభ్యురాలు కణితి రజిని, కారం మహి, పాయం ప్రియ, నూప లక్ష్మి, నూప గంగమ్మ, కుంజ జోగమ్మ, కారం గంగమ్మ, రూప రాజమ్మ, పోడియం అక్కమ్మ, కొరస నాగమణి, సోయం ముత్యాల అక్క, సవలం సావిత్రి, మల్లం సుశీల, నాగమణి, సమ్మక్క, శ్యామల, కాక లక్ష్మి, నరసమ్మ, నూప రమ్య, కారం కావ్య, ఇర్ప అన్నపూర్ణ, రమాదేవి, పాయం గీత, నూప సీతారామయ్య, నాగేశ్వరరావు, కారం లక్ష్మణ్ తదితరులతో పాటు గ్రామ మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంజూరైన గ్రామ సంఘాల భవనాలకు తక్షణమే స్థలాలు కేటాయించాలి.

- మహిళా చట్టాలపై గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలి.
- ప్రజావాణిలో అధికారులకు మహిళా రక్షణ సంఘం వినతి.

**చర్ల సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలు కల్పించాలని మహిళా రక్షణ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు చిట్టిమల్ల సుజాత కోరారు. సోమవారం చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి మహిళా రక్షణ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. మండలంలోని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. మహిళలకు కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణ తదితర ఉచిత శిక్షణా కార్యక్రమాలను



గ్రామస్థాయిలో నిర్వహించాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు బ్యాంకులు, స్త్రీనిధి తదితర మార్గాల ద్వారా రుణ సదుపాయం కల్పించి, స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 13 గ్రామ సంఘాల భవనాలు మంజూరయ్యాయని, ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించారని తెలిపారు. అయితే ఇప్పటివరకు భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు కేటాయించకపోవడంతో మంజూరైన నిధులు వినియోగానికి నోచుకోకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మండల పరిషత్ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ సంఘాల భవనాలకు వెంటనే స్థలాలు కేటాయించి, నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. అలాగే మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులు, రక్షణ చర్యలపై గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా రక్షణ సంఘం నాయకులు కే. స్వరూప, వై. వెంకటలక్ష్మి, ఎం. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం" బృందం ఆధ్వర్యంలో హట్యాసింగ్ వర్ధంతి సందర్భంగా డయాలసిస్ రోగులకు పౌష్టికాహారం.



**చర్ల సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** కీర్తిశేషులు బానోత్ హట్యాసింగ్, విశ్రాంత ఎంపీడీవో వర్ధంతిని పురస్కరించుకుని డయాలసిస్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆయన కుమారుడు, ఏపీఆర్‌జేసీ నాగార్జునసాగర్ మిత్రుడు బానోత్ రమణ రూ.5,000 విరాళంగా అందించగా, ఆ మొత్తంతో చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయాలసిస్ రోగులకు సోమవారం మధ్యాహ్నం పౌష్టికాహారం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. మీకోసం మేమున్నాం బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జి నిమ్మల భాస్కర్ చేతుల మీదుగా రోగులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదలు, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పలు సేవా కార్యక్రమాలను సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. కీర్తిశేషులు బానోత్ హట్యాసింగ్ వర్ధంతిని సేవా కార్యక్రమం ద్వారా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గొట్టిపాటి శ్రీనివాసరావు, అక్కినేని నెహ్రూ, దొడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమల్లెల గ్రామం, పోషణ కార్యక్రమం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 28 మీ వార్త ఆర్ సి:** వేంసూర్ మండలం చిన్నమల్లెల గ్రామం, పోషణ మాసంలో సందర్భంగా సర్పంచ్ కుక్కపల్లి ధనలక్ష్మి కిరణ్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా





సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఆవశ్యకత గురించి ఐదు సంవత్సరాల వరకు పిల్లలను పెంచే విధానం గర్భిణీ స్త్రీల ఆహారం గురించి వివరించినారు మరియు ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతతో పిల్లల పెంపకం పై శ్రద్ధ వహించాలని ఆహారపు అలవాట్లను మార్చి పిల్లలకు ఇంటి ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో 8 మంది పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి పోషణ స్టాలు పెట్టనైనది ఈ కార్యక్రమమునకు సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం పంచాయతీ సెక్రెటరీ దివ్యశ్రీ గ అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి ముక్తేశ్వరి ఆశ మంగమ్మ ఆయా చుక్కమ్మ పంచాయతీ సిబ్బంది వెంకటరమణ మరియు తల్లిదండ్రులు పిల్లలు హాజరైనారు.

# కాంగ్రెస్ మండల పార్టీ కార్యదర్శిగా కొండా జయరాజు.

- ట్రెజరర్ గా నీలాల నరసింహారావు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 28 మీ వార్త అర్ సి:** అధిష్టానం, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రామానగరం గ్రామానికి చెందిన కొండా జయరాజు కు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా, అదే గ్రామానికి చెందిన నీలాల నరసింహారావు కు ట్రెజరర్ గా, మండల పార్టీ అధ్యక్షులు సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఇంత మంచి అవకాశాన్ని ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు, దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకుని వెళ్లి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్వార్థం లేకుండా పార్టీ కోసం పనిచేసి, అభివృద్ధి వైపు పయనించే విధంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు.



# అలరించిన ప్రజా కళారూపాలు, ప్రదర్శనలు.

- ఎర్రటెండలో కదం తొక్కిన ఎర్రదండు.
- పెవిలియన్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన.

**ఖమ్మం సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** అఖిలభారత కిసాన్ మజ్దూర్ సభల సందర్భం గా యస్ఆర్, బిజీయన్ఆర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో ఉభయ తెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా నుండి వచ్చిన ప్రజా




కళాకారులు బహిరంగ సభకు ముందు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిర్వాహణలో జరిగాయి. రైతు కూలీల ఊరేగింపు బహిరంగ సభ ప్రాంగణం లో ప్రవేశించగానే వేదిక పైన తాము కౌశలాన్ని ప్రదర్శించారు. తొలుత జంగారెడ్డి గూడెం ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చిన కొమ్ము కళాకారులు డప్పులు వాంచుతూ లయ బద్ధంగా నృత్యం చేశారు.ఓగ్గు కాదు మల్లక్క అదిలాబాద్ టీంఅన్నదాత రైతన్నా అన్ననృత్యం రైతుపడే బాధలను, దోపిడీ ని వివరించే విధంగా మహిళా బృందం అద్భుతం గా ప్రదర్శన ఇచ్చారు.భద్రాచలం ప్రాంతం నుండి వచ్చిన గిరిజన కళాకారులు బాణాలు ధరించి చేసిన ఆదివాసీ ప్రదర్శన విశేషంగాఆకట్టుకుంది.గంగిరెద్దు వేషధారణతో ఓకళాబృంధం ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది, ఖమ్మం ప్రాంతంకు చెందిన కోలాటం దళంప్రదర్శన, మహబూబాబాద్ కు చెందిన మహిళా డప్పుదళం పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది. టేకులపల్లికి చెందిన మహిళలు బంజారా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీకాకుళం గిరిజన పోరాటం దృశ్యరూపంగా సిక్కోలు యుద్ధం జముకుల కథ ను ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర కళాకారులు ప్రదర్శించారు. హైదరాబాద్ కళాకారులు అమరుడు నాగన్న స్మృతిలో ఆధునిక మౌన నృత్యరూపకం కవితాత్మకంగా ప్రదర్శించారు. మనిషి మరణించవచ్చు కానీ పాటకు మరణం లేదు అంటూ నాగన్న అమరత్వం పైన అద్భుతమైన దృశ్యరూపం ప్రదర్శించారు.సభలో తమిళనాడు కోలాం జిల్లా నుండి వచ్చిన కళాకారులు తమిళ భాషలో పాడిన ఎర్రజెండా పాటలు ఆకట్టుకున్నాయి.ఓరిస్సాతో పాటువివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజా కళాకారులు వేదిక పై పాటలు పాడారు. తొలిసారి ఖమ్మం లో వివిధ జిల్లాల, రాష్ట్రంల కళాకారుల కళాబృందాలు కనువిందు చేయడమే కాక ఖమ్మం ప్రజలను ఆకట్టుకున్నాయి. అరుణోదయ తెలంగాణా కళాకారులు ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. పి.వేణు, ఉదయగిరి, శ్రీశైలం, వద్దెన్న,బి.,లక్ష్మన్న,జ్యోతి,మంగ, ఉమేష్,మల్లన్న దదితరులు ఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. బహిరంగసభకు వచ్చిన వేలాది మంది ప్రజలు ప్రజా కళారూపాలను ఆస్వాదించారు.

## జూనియర్ కళాశాల అధ్యాపకుడు దుర్గాప్రసాద్ కు ఘన సన్మానం.

**కారేపల్లి సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జపాన్ ఎడ్యుకేషన్ ఎక్స్పోజర్ కు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు దుర్గా ప్రసాద్ ఎంపిక చేసి పంపారు. ఎక్స్పోజర్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు



విజయ కుమారి అధ్యక్షతన సోమవారం అభినందన సభ కళాశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దుర్గాప్రసాద్ మాట్లాడుతూజపాన్ దేశంలో మన విద్యార్థులు చదువుకోవడానికి ఉద్యోగాలు తెలుసుకోవడానికి అక్కడ ఉన్న వసతుల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యార్థులు అక్కడి వలె అభివృద్ధి పథంలోకి రావాలంటే వసతుల గురించి చెప్పారు.కైజెన్, తొక్కతను, ఇకీగాయ్, కింసుగి విధానాల ద్వారా మనం జపాన్ స్థాయిని పొందగలం అని వారికి కొన్ని మెలకువలలో తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు విజయ కుమారి మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ గారు చేస్తున్న ప్రయోగాలు, పడుతున్న శ్రమను గుర్తించి ఇంటర్మీడియట్ సెక్రెటరీ మేడం జపాన్ పంపారని ఇందువల్ల వారి బాధ్యత పెరిగిందని అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోప్రధాన ఆచార్యులు, విశ్రాంత ప్రధానాచార్యులు కేఎస్ రామారావు, వాసిరెడ్డి శ్రీనివాస్ఏనుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం పాల్గొన్నారు.టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపల్ తో కలిసి అందరూ దుర్గాప్రసాద్ ను ఘనంగా సన్మానించారు

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి'

**కారేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి :** సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన





కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే వ్యాసరచన, క్విజ్, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థ రహిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఎం.సమీనా కౌర్, ఎం.స్వాతి, జి.అరుణపూర్ణ, బి.రమ, బి.వసంత్ పాల్గొన్నారు.

## భారత యువతకు ఆదర్శం భగత్ సింగ్

**కారేపల్లి సెప్టెంబర్ 28 నీ మీ వాస్తు ప్రతినిధి :** నేటి యువతీ యువకులకు నిత్యం ఆదర్శం భగత్ సింగ్ అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆదేర్ల వినయ్ కుమార్ అన్నారు.



సెప్టెంబర్ 28 భగత్ సింగ్ 119 వ జయంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువతీ యువకులు ఎదుర్కొంటున్న విద్యా వైద్యం నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం చూపులేకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యా వైద్యం పిరమైపోయాయని చదువుకునే స్థితి నుంచి చదువు కొనే స్థితికి, వైద్యం వ్యాపారమయం అయిపోయిందని విమర్శించారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ లకు ప్రభుత్వ సంస్థలను ప్రజాధనాన్ని సంపదను అప్పనంగా కట్టబెడుతూ ఆశ్రిత పక్షపాత పెట్టుబడి దారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని అన్నారు ఈ కారణంగానే అంబానీ ఆధానీల ఆస్తులు వందల శాతం పెరిగాయని పేదల బతుకులు నిత్యవసర సరుకుల ధరల పెంపు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు పెరిగిన ధరల కనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చిన ఉద్యోగ సంఖ్యను పూర్తి చేయకుండా బజ్జీలు పకోడీలు వేసుకోవడమే ఉద్యోగ అవకాశము అన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చదివిన ప్రతి ఒక్కరికి చదువును బట్టి ఉపాధి అవకాశాలు కల్పించని కారణంగా 45 శాతం గరిష్టానికి నిరుద్యోగిత రేటు పెరిగిందని పేర్కొన్నారు. విద్య వైద్యం ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించే స్థితికి వచ్చిందని నేటి యువతీ యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చిలుములభరత్, గడ్డందిలీప్,గాదె నరేష్, తాళ్లూరిరాజా, కిన్నెరకిరణ్, వాడపల్లిఉపేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# టాస్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు.
- జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు.
- 537 మంది పదో తరగతి, 411 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు.

**ఖమ్మం సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టాస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో టాస్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం రెండు పరీక్షా కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షలకు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌ను, ఇంటర్మీడియట్ పరీక్షలకు జీహెచ్ఎస్ రికాబ్ బజార్ పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 537 మంది ఎస్సెస్సీ, 411 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ దుకాణాలను పరీక్షల సమయంలో మూసివేయించాలని, పరీక్షలు జరిగే సమయంలో 163 బీఎన్ఎస్‌ను అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయాల్లో పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,



ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని సూచించారు.పరీక్షలు పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం ఎలాంటి ఆలస్యం లేకుండా స్పీడ్ పోస్టు ద్వారా సంబంధిత అధికారులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళా సాధికారిక విభాగ ఆధ్వర్యంలో ఆత్మవిశ్వాసాన్ని నింపే కార్యక్రమాలు.

- విద్యార్థినిల, మహిళల సంపూర్ణ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి,తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు
- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి .

**ఖమ్మం సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్వయం ప్రతిపత్తి ఖమ్మం మహిళా సాధికారిక విభాగ ఆధ్వర్యంలో విద్యార్థినిల, మహిళల సంపూర్ణ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా మహిళల, విద్యార్థినుల స్వీయ రక్షణకు ఆత్మవిశ్వాసానికి, ఆరోగ్యానికి, స్వీయ క్రమశిక్షణ పెంపొందించేందుకు కరాటే విద్యను కళాశాల యొక్క బెస్ట్ ప్రాక్టీస్ గా ఉచితంగా నేర్పిస్తున్నామన్నారు.ఈ సర్టిఫికెట్ కోర్సులో చేరేందుకు కళాశాల విద్యార్థినులకే కాక ఖమ్మం పరిసర ప్రాంతంలో ఉండేగృహిణులకు, విద్యార్థినులకు కూడా అవకాశం



కల్పిస్తున్నాము అని అన్నారు. పోలీస్ శాఖ, శాంతి భద్రతల విభాగం మరియు రక్షణ, యుద్ధకళల రంగంలో పనిచేయాలనుకునే వారికి కరాటే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు.గత సంవత్సరం కరాటే సర్టిఫికెట్ కోర్సును కరాటే మాస్టర్ శ్రీ రామకృష్ణ శిక్షణలో విజయవంతంగా నిర్వహించామని, దీని వల్ల 150 మంది విద్యార్థినులు లాభపడ్డారన్నారు.ఈ సంవత్సరం కూడా 29-9-2026



నుండి మహిళా సాధికారిత విభాగం మరియు శారీరక వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో కరాటే సర్టిఫికెట్ కోర్సును రెండు నెలల పాటు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు, విద్యార్థినులు మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ శ్రీమతి జి సావిత్రి, లేదా ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వై. శ్రీనివాసరావు గార్ల దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

# సర్ పై భగ్గుమన్న అధికార పక్షం.

- ఓట్ల చోరీకి నిరసనగా ఖమ్మం ధర్నా చౌక్‌లో కాంగ్రెస్ మహా ధర్నా.
- సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం.

**ఖమ్మం సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి:** ఏఐసీసీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈ మేరకు అధికారులకు మెమొరాండం సమర్పించారు.ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, అసిఫ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్



చౌదరి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించరాదని, ప్రతి అభ్యంతర దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు.

రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చూడటానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్




బాలాజీ నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్లు మట్టూరి వేంకటేశ్వరరావు, దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్లు వెన్నపూసల సీతారాములు,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మిక్కిలినేని మంజుల నరేంద్ర, లకవత్ సైదులు నాయక్, ముక్తార్, కమర్తపు మురళి,పల్లెబోయిన భారతి చంద్రం, పైడిపల్లి సత్యనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ ఏలూరి రవికుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు, ప్రజాస్వామిక వాదులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన శ్రేణులు అందరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## యువ కవి ధారా శ్రీకాంత్ గారికి రాజమండ్రిలో ఘన సన్మానం

**కొత్తగూడెం సెప్టెంబర్ సెప్టెంబర్ 28మీవార్త ఆర్ సి :**చైతన్య సారస్వత పరిషత్ తెలుగు భాష చైతన్య సమితి కుసుమ ధర్మన్న కళాపీఠం మహాకవి గురజాడ అప్పారావు జయంతోత్సవం సందర్భంగా జాతీయ తెలుగు శతకవి సమ్మేళనం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ,రాజమహేంద్రవరం లో లో భాగంగా 27-9 -2026 కవి సమ్మేళనం జరిగింది కవిమ్మేళనంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జెక్కేపల్లి పల్లి గ్రామానికి చెందిన యువ కవి దారా శ్రీకాంత్ గారు కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చెయ్యటం జరిగింది.



ఈ కార్యక్రమునకు దేశ, విదేశాల నుండి కవులు,కళాకారులు ,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని కవి సమ్మేళనం విజయవంతం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ కవి దారా శ్రీకాంత్ ని ఫౌండర్ అండ్ చాంబర్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ రాజమహేంద్రవరం శ్రీ కె వి వి సత్యనారాయణ రాజు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవి వర్మ కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపకులు రాధా కుసుమ దారా శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించటం జరిగింది.

# నిలిచిపోయిన వాహనాలకు గండ్లు పూడ్చి.. రహదారి సౌకర్యం కల్పించాలి

- బుద్దారం--రాయగూడెం మధ్య నిలిచిన రాకపోకలు





**నేలకొండపల్లి సెప్టెంబర్ 28 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుద్దారం--రాయగూడెం గ్రామాల మధ్య ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతింది. వరద ఉధృతికి రహదారికి గండి పడటంతో రాకపోకలు స్తంభించాయి.దీంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
దెబ్బతిన్న రహదారిని కాంగ్రెస్ నాయకులు ఇరగదిండ్ల నాగరాజు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దారం--రాయగూడెం గ్రామాల మధ్య రహదారి వరదలకు కొట్టుకుపోవడంతో కట్టుకాచారం, రాయగూడెం,కొంగర, అప్పలనరసింహాపురం గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. బుద్దారం, రాజారాంపేట గ్రామాల ప్రజలకు జగ్గయ్యపేట వైపు రాకపోకలు సాగించేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.
అదేవిధంగా వంతెన నిర్మాణం పూర్తయినప్పటికీ రహదారి సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.బుద్దారం వాగు వద్ద గండి పడిన ప్రాంతంలో తక్షణమే మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాలని కోరారు.సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భగత్‌సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం.!

- అన్యాయం పై పోరాడే ధైర్యం,దేశభక్తి ప్రతి యువకుడిలో ఉండాలి.
- నేలకొండపల్లిలో ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు..



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ఆర్ సి :**దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు భగత్‌సింగ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు.
నేలకొండపల్లిలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు.ఆయన జీవితమే దేశభక్తికి, ధైర్యానికి, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచిందన్నారు.
భగత్‌సింగ్ ఆశయాలు కేవలం చరిత్ర పుటలకే పరిమితం కాకుండా నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.
సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం,అవినీతికి వ్యతిరేకంగా నిలబడే స్ఫూర్తి,సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే సంకల్పం ప్రతి యువకుడిలో పెంపొందాలని పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.

కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాకమల్ల మల్లికార్జున, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు షేక్ సుభాని, భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షురాలు తుపాకుల సౌజన్య నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు,ఇతర వెనుకబడిన తరగతుల విభాగం మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, గిరిజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మూడు రమేష్ తో పాటు వివిధ పార్టీ నాయకులు స్థానిక కార్యకర్తలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుడికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఖమ్మం నగరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు జన్మదినం సందర్భంగా.....







- మద్దులపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం పండ్లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఖమ్మం నగరం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప డిగ నాగమణి,ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు,ఈ.సురేష్,కదారి సైదులు,కాట్రాల కోటయ్య,సామ నర్సిరెడ్డి,ఇమ్మడి వెంకన్న,
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# SIR ప్రక్రియపై మహాధర్నా -- అశ్వారావుపేట నియోజకవర్గం

- దమ్మపేట, అశ్వరావుపేట మండలాల నుంచి బలమైన గళంఅశ్వరావుపేట

**సెప్టెంబర్ 28 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**ఓటర్ల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు మరియు డీసీసీ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న ఆదేశాల మేరకు ఈరోజు కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారులి.
సర్ ప్రక్రియలో ఓటర్లకు ఎదురవుతున్న సమస్యలు, ఓటర్ల జాబితా ప్రక్రియపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కి వినతిపత్రం అందజేశారులి
ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం నుండి మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలి మహాధర్నాలో పాల్గొనడం జరిగింది ముఖ్యంగా మండలంలో ఉన్నటువంటి జిల్లా కమిటీ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, దమ్మపేట టౌన్ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు , ఆత్మ కమిటీ సభ్యులు పగడాల కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, గట్ల సర్వేశ్వరావు, కొయ్యల ప్రసాద్, అన్నవరపు నాగేంద్రరావు, వనమాల సూరిబాబు, అడపా పోలా రావు, కందుల సుబ్బారావు, మల్కారం నుండి మండల కమిటీ మహిళ మల్కారు నుండి మండల కమిటీ మహిళా సభ్యురాలు నిర్మల ఆధ్వర్యంలో మహిళలు, గణేష్ పాడు రామారావు, పలువురు నాయకులు కార్యకర్తలు దమ్మపేట మండలం నుండి పాల్గొనడం జరిగింది.
రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు .
జిల్లా ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రంరావు జిల్లా కమిటీ నాయకులు తుమ్మ రాంబాబు గారులి
అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ
TPCC అశ్వారావుపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీ నరదల మణికంఠ.
"ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం -- ప్రతి ఓటు విలువైనదే" అనే నినాదంతో ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ గళాన్ని వినిపించారు.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుంది.లిఅని తెలియజేయడం జరిగింది.

# సీతారామ ప్రాజెక్టు కాలువ కింద భూములు కోల్పోయి న రైతులకు రూ.25 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ





**కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి :** సీతారామ ప్రాజెక్టు కాలువ కింద భూములు కోల్పోయి న రైతులకు నష్టపరిహారం గా రూ.25 లక్షలు ఇవ్వాల ని తెలంగాణ రైతు సంఘంవైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ కోరారు.కామేపల్లి రెవిన్యూ లో తాళ్లగూడెం గ్రామంలో గతంలో భూమి సర్వే నిర్వహించి అవార్డు చేయలేదని,అదే విధంగా మద్దులపల్లి రెవిన్యూ లో సర్వే నిర్వహించి అవార్డు జరగలేదని సోమవారం తెలిపారు.ఈ రెండు రెవిన్యూ గ్రామాలకు సంబంధించి తక్షణమే ఇప్పుడున్న భూమి వ్యాల్యూషన్ ప్రకారం నష్టపరిహారం 25 లక్షల రూపాయలు ఇవ్వాలని దుగ్గి కృష్ణ కోరారు.ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్ గ్రీవెన్స్ డే లో జేసీ శ్రీనివాస్ రెడ్డి ని రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సింగరేణి, ఏన్కూర్ మండలాల్లో భూములు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగం వెంకన్న,జారే గోపయ్య, వసంతరావు,నాగమణి, రమేష్,వెంకటేశ్వరరావు, నాదెండ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తికి ప్రతిభాని గుర్తించి ఇప్పటికీ 84 అవార్డులుకీర్తి ఐకాన్ అవార్డు



**నేలకొండపల్లి సెప్టెంబర్:28 మీ వార్త ఆర్ సి :**నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తికి హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో కీర్తి ఐకాన్ అవార్డు లభించింది.ఆయన ప్రతిభను గుర్తించిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేసింది.
ఫౌండేషన్ చైర్మన్ శిరీషారెడ్డి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా గుగ్గిళ్ల దివ్యమూర్తి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.తన ప్రతిభతో ఎంతోమంది విద్యార్థుల్లో చైతన్యం కలిగిస్తూ,వారిని ప్రోత్సహిస్తున్నందుకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.
ఈ సందర్భంగా గుగ్గిళ్ల దివ్యమూర్తి మాట్లాడుతూ కీర్తి ఐకాన్ అవార్డు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు తన ప్రతిభకు గుర్తింపుగా 84 అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో పి. శ్రీనివాసరావు,ఎస్. యాదగిరి,మహేష్, దుర్గా భవానితో పాటు దివ్యమూర్తి అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అజయ్‌తండాకు గర్వకారణం.. తేజావత్ కిషోర్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి..





**నేలకొండపల్లి సెప్టెంబర్:28 మీ వార్త ఆర్ సి :**నేలకొండపల్లి మండలంలోని అజయ్‌తండాకు చెందిన తేజావత్ కిషోర్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందిన ఆయనకు తాజాగా పదోన్నతి లభించింది.
ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తేజావత్ కిషోర్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖలో మంచి పేరు సంపాదించుకున్నారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన ఆయన కృషికి పదోన్నతి మరింత గుర్తింపుగా నిలిచింది.
ఖమ్మం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా తేజావత్ కిషోర్ పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా అజయ్‌తండా వాసులు,గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు,పోలీస్ సిబ్బంది ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.
తేజావత్ కిషోర్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించడం అజయ్‌తండా ప్రజలకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# దమ్మపేట మండలంలో రూ.84 లక్షల అభివృద్ధి పనులు

- శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట సెప్టెంబర్ 28 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**దమ్మపేట గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.84 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.
ఈ క్రమంలో మొండివర్రె గ్రామంలో హలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.
అనంతరం జగ్గారంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసి రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కొడిసెలగూడెంలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం నాయుడుపేట పంచాయతీ తటిసుబ్బన్నగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. పట్వారిగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.
అనంతరం మందలపల్లి ౨+ూఔౖ=ాలో నిర్వహించిన అశ్వారావుపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు .చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు మండలనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## కామేపల్లి లో పోలింగ్ బూత్ లను పరిశీలించిన తాసిల్దార్ శ్రీనివాసరావు



కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి : కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ లను తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్ లను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.ఆయా బూత్ లలో ఉన్న సదు పాయాలను కూడా పరిశీలించడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఏ.శైల తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో ముమ్మరంగా క్లోరినేషన్

– దోమల నివారణకు ఫాగింగ్



కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి : కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సోమవారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహిం చారు.సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా క్లోరినేషన్ నిర్వహిం చారు.రహదారులకు ఇరువైపులా,గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.అదే విధంగా దోమల నివారణకు ఫాగింగ్ కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.పరిసరాల పరిశు భ్రత అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభకు హాజరుకండి

– చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం



కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరప తి సంఘం కార్యాలయం లో మంగళవారం ఉద యం 11 గంటలకు మహాజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం సోమవారం తెలిపారు.సంఘ సభ్యులు , పుర ప్రముఖులు,ప్రజా పతినిధులు,రైతులు పాల్గొని ఈ మహాజన సభ సమావేశంను విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

## కామేపల్లి లో సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలం కేటాయించి నిర్మించాలి

– తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను



కామేపల్లి, సెప్టెంబర్ 28 మీ వార్త ప్రతినిధి : మండల కేంద్రమైన కామేపల్లి లో సేవాలాల్ మహారాజ్ గుడికి స్థలం కేటాయించి గుడి ని నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ను ప్రజావాణిలో కలిసి లిఖిత పూర్వకంగా విన్నవించారు.

అనంతరం శ్రీను మాట్లాడు తూ కామేపల్లి మండలం లో 24 గ్రామ పంచాయతీలలో 59 శివారు గ్రామాలలో అత్యధిక మెజారిటీగా గిరిజనులు ఉన్నందున గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి ని నిర్మించాలని,మండల కేంద్రంలో 103 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ఉన్నదని తెలిపారు. మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరూ సహకరించి సంత్ సేవాలాల్ మహారాజ్ మేరా మా యాడి గుడి కట్టించే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన అందరికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జరపల రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులను లైట్ తీసుకుంటున్న రెస్టారెంట్లు



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో టీజీ సేఫ్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ప్రముఖ హోటళు ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు బయటపడ్డాయి. మొత్తం 20 సంస్థలను తనిఖీ చేయగా.. తీవ్రమైన లోపాలు గుర్తించిన 11 సంస్థల ఫుడ్ లైసెన్సులను సస్పెండ్ చేసి.. మూసేయాలని ఆదేశించారు. కొన్ని కిచెన్లలో ఎలుకలు, బొద్దింకలు, ఫంగస్ పట్టిన ఆహారం, గడువు ముగిసిన పదార్థాలు, అపరిశుభ్రమైన నిల్వ పరిస్థితులు గుర్తించారు. అయితే లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని హోటళ్లు ఇంకా ఓపెన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లపై తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ( టీజీ సేఫ్ ) అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లోని 20 ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో టీజీ సేఫ్ ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. కిచెన్‌లలో అపరిశుభ్రత, పురుగులు, ఎలుకల సంచారం, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సరిగా నిల్వ చేయని ముడిసరుకులు వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు.తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తించిన 11 హోటళ్ల ఫుడ్ లైసెన్సులను టీజీ సేఫ్ అధికారులు సస్పెండ్ చేశారు. తక్షణమే హోటళ్లలో కార్యకలాపాలు నిలిపివేసి.. మూసేయాలని ఆదేశించారు. మరో 6 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు.. 3 రెస్టారెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో గుర్తించిన అనుమానాస్పద ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లను సేకరించి పరీక్షలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే టీజీ సేఫ్ అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు వాటిని పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మరీ ముఖ్యంగా గచ్చిబౌలిలోని 'అంతేరా కిచెన్ అండ్ బార్'పై అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగినట్లు తెలుస్తోంది. లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ మరుసటి రోజు కూడా రెస్టారెంట్ తెరిచి ఉండటాన్ని టీజీ సేఫ్ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలకు కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించిన నేపథ్యంలో వాటిని అమలు చేయకపోతే తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ముఖ్యంగా ప్రజలు నేరుగా వినియోగించే ఆహారానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తనిఖీల్లో కొన్ని రెస్టారెంట్ల వంటగదుల్లో పరిస్థితులు అధికారులను విస్మయానికి గురిచేశాయి. హైటెక్ సిటీలోని 'మోనాస్టరీ'లో ఫంగస్ పట్టిన కూరగాయలు, కుళ్లిన గుడ్లు, సరైన లేబులింగ్ లేని ఉత్పత్తులను గుర్తించారు. గచ్చిబౌలిలోని 'శివాని ది రెస్టారెంట్ అండ్ బార్'లో మురికిగా ఉన్న కిచెన్ ఫ్లోర్‌తో పాటు పురుగులు పట్టిన ఆహార ధాన్యాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.అదే ప్రాంతంలోని 'అల్ సబా' రెస్టారెంట్‌లో కిచెన్ చిమ్నీలు జిడ్డుగా ఉండటం, సిబ్బంది గుట్కా నములుతూ పనిచేయడం, సిగరెట్ బడ్స్ కనిపించడం వంటి లోపాలు గుర్తించారు. ఫ్రిజ్‌లలో ఉడికించిన ఆహారాన్ని, పచ్చి మాంసాన్ని కలిపి నిల్వ చేసినట్లు కూడా అధికారులు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని 'లక్కీ మల్టీకుసిన్', 'సాయి రామ్ మెస్'లో అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, పురుగులు పట్టిన మైదా, మినపప్పు వంటి పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే తొలగించారు.గచ్చిబౌలిలోని 'ఉడుపీస్ ఉపహార్'లో మురుగునీటి డ్రెయిన్లు బ్లాక్ కావడంతో దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఎలుకల సంచారాన్ని కూడా అధికారులు గమనించారు. హైటెక్ సిటీలోని 'కోల్ స్పార్క్'లో ఫంగస్ పట్టిన 22 కిలోల వేరుశెనగలు, 25 కిలోల మిరియాలు, 8.9 కిలోల జీడిపప్పును స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.'కాంచీ కేఫ్'లో సీలింగ్‌పై సాలెగూళ్లు, పాడైన ముడిసరుకులు ఉన్నట్లు గుర్తించారు. ఇన్‌ఆర్బిట్ మాల్‌లోని 'అమ్ ఆహ్ తెలుగు కిచెన్'లో ఎలుకలు కొరికిన మయోనైజ్ ప్యాకెట్లు, ఆహార పదార్థాల్లో బొద్దింకలు ఉన్నట్లు తనిఖీల్లో బయటపడింది. అదే మాల్‌లోని 'ఫ్యూజన్ 9/అమ్నీషియా స్కై బార్'లో ఎలుకల విసర్జన ఆనవాళ్లు, ఫంగస్ పట్టిన క్యారెట్లను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.తీవ్రమైన ఉల్లంఘనలు కాకుండా సరిదిద్దాల్సిన లోపాలు ఉన్నట్లు గుర్తించిన ఆరు సంస్థలకు టీజీ సేఫ్ అధికారులు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. మాదాపూర్‌లోని రామేశ్వరం కేఫ్, గచ్చిబౌలిలోని ఇష్టా (విరుంత ఫుడ్స్), సాహిబ్స్ బార్బెక్యూ, పక్కా లోకల్, గచ్చిబౌలి హోటల్ షాదాబ్, షా ఘౌస్ రెస్టారెంట్లు ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సంస్థల్లో తీసుకున్న పారిశుధ్య చర్యలను పరిశీలించేందుకు రీ–ఇన్‌స్పెక్షన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితుల్లో మెరుగుదల లేకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.టీజీ సేఫ్ స్పెషల్ టీమ్స్ నిర్వహించిన ఈ తనిఖీల్లో హోటల్ అవసా, మినర్వా గ్రాండ్, 63 డిగ్రీస్ మోడర్న్ రీజినల్ బఫే వంటి సంస్థలను కూడా పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాలు, వంటగది పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వ, ఆహార పదార్థాల గడువు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌లకు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. వాటి పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.రెస్టారెంట్లలో ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత, ఆహార నాణ్యత, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ వంటి అంశాలను గమనించాలని నిపుణులు హితవు పలుకుతున్నారు. ఒకవైపు అధికారులు తనిఖీలు చేసి ఉల్లంఘనలను గుర్తిస్తున్న సమయంలోనే.. మరోవైపు వారి ఆదేశాలు జారీ చేసిన సంస్థలు తిరిగి కార్యకలాపాలు కొనసాగిస్తే ప్రజారోగ్య పరంగా ఆందోళన కలిగించే పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. లైసెన్సులు సస్పెండ్ చేసిన తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు కొనసాగించే సంస్థలపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయపడుతున్నారు.

# మంత్రివర్గ విస్తరణకు మళ్లీ బ్రేక్



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ అంశం ఎప్పుడూ వార్తల్లో ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఇప్పటివరకూ పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పడలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ఏడాది ఆఖరు వరకు లేదా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం లేదని తెలుస్తోంది.ప్రభుత్వంలో ఇప్పటికే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా, ఇటీవల కొండా సురేఖ ఉద్వాసనతో ఆ సంఖ్య మూడుకి చేరింది. ఖాళీలను తక్షణమే భర్తీ చేస్తారని.. దసరాలోపు విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ విదేశీ పర్యటనకు వెళ్లడం.. మరోవైపు అధిష్టానం సమయం తీసుకోవాలని భావిస్తుం డటంతో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ ఉండదని అర్థమైపో యింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించే వారికి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రాంతీయ సమీకరణాలు అర్థం కావడానికి కాస్త సమయం పడుతుంది.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో సామాజిక వర్గాల సమతుల్యత పాటించడం రేవంత్ సర్కార్‌కు కత్తి మీద సాములా మారింది. ఇటీవల కొండా సురేఖ నిష్క్రమణ తర్వాత, ఆ స్థానాన్ని భర్తీ చేసే క్రమంలో బీసీ వర్గాలకు చెందిన మున్నూరుకాపు, పద్మశాలి, గౌడ వర్గాలకు చెందిన ముగ్గురు మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించారు. కానీ కేబినెట్ కూర్పులో ప్రాంతీయ, కుల సమీకరణాల ఒత్తిడి అధికార పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒకరికి కేబినెట్‌లో చోటు దక్కాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ వినిపిస్తోంది. అలాగే లంబాడాల నుంచి కచ్చితంగా ఒకరికి స్థానం దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వరంగల్ నుంచి మాధవరెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఎప్పటినుంచో కేబినెట్ సీటు కోసం ఎదురు చూస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పేరు కూడా కొత్త టీమ్‌లో వినిపిస్తోంది. ఒకవేళ పీసీసీ అధ్యక్షుడికి మంత్రివర్గంలో చోటు ఇస్తే, ప్రస్తుత మంత్రులలో ఒకరికి ఆ బాధ్యతలు అప్పగించేలా వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ స్థానం లక్ష్మణ్‌కుమార్‌కు దక్కవచ్చనే చర్చ కూడా జరుగుతోంది.హడావుడిగా కేబినెట్ విస్తరణ చేపట్టడం కంటే రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు వేచి చూడాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు సమాచారం. మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తే.. ఎన్నికల సమయంలో అసంతృప్తి రగులుతుందనే భయం కూడా పార్టీని వెంటాడుతోంది. అందుకే అలాంటి వాటికి తావివ్వకుండా చూసేందుకే ఈ తాత్సారం జరుగుతోందని స్పష్టమవుతోంది.

# అధికారమే లక్ష్యంగా కమలం పావులు



హైదరాబాద్ : దక్షిణాదిలో అధికారమే లక్ష్యంగా పావులు కదు పుతున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థా యిలో సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఐదుగురు ప్రముఖులతో కూడిన ప్రత్యేక నాయకత్వ కమాండ్ స్ట్రక్చర్‌ను తెరపైకి తెచ్చింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రకటించిన ఈ సంస్థాగత మార్పులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తున్నాయి. అయిదు గురి కమాండ్ స్ట్రక్చర్‌లో రాజకీయ వ్యవహారాలు చూసేం దుకు ముగ్గురు, సంస్థాగత బాధ్యతలు నిర్వర్తించేందుకు ఇద్దరు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. రాజకీయ వ్యవహారాల వైపు నుంచి చూస్తే.. కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే అభయ్ పాటిల్, రేఖా శర్మలు కో–ఇన్‌చార్జ్‌లుగా కొనసాగు తున్నారు. ఇక తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సాల్ పైన పార్టీ అధిష్టానం మరోసారి నమ్మకం ఉంచి అదే స్థానంలో కొనసాగించింది.ఇక సంస్థాగత విభాగం బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీ హైక మాండ్, మధుకర్‌ను ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రాష్ట్ర ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా నియమించింది. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త అయిన మధుకర్ కు మధ్యప్రదేశ్ బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇకపై హైదరాబాద్ కేంద్రంగా తన బాధ్యతలు నిర్వర్తించ నున్నారు. అలాగే రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీగా దాశరథిని నియమించారు. ఆయన వరంగల్ కేంద్రంగా పనిచేయనున్నారు. జాతీయ జనరల్ సెక్రటరీ బి.ఎల్.సంతోష్ వర్గానికి చెందిన నేతలుగా వీరికి పార్టీలో బలమైన గుర్తింపు ఉంది.తెలంగాణలో ఇటీవలి పరిణామాలు, మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఈ సరికొత్త ప్రయోగానికి తెరలేపింది. ఒకవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని చూస్తున్న కాషాయ పార్టీకి, క్షేత్రస్థాయిలో అంతర్గత సమన్వయ లోపం పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యవహారాలు, సంస్థాగత పటిష్టతను వేర్వేరుగా విభజించి వేర్వేరు కేంద్రాల నుంచి పర్యవేక్షించాలని హైకమాండ్ భావించింది.రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న బీజేపీ, రాబోయే ఎన్నికల నాటికి కేడర్‌లో జోష్ నింపేందుకు ఈ నాయకత్వ పునర్వ్యవస్థీకరణ దోహదపడుతుందని అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న సమర్థులైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో క్రమశిక్షణను మరింత కఠినతరం చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ స్థాయి నుంచి నియమితులవుతున్న ఈ కమాండ్ స్ట్రక్చర్‌కు మధ్య సమన్వయం ఏ మేరకు కుదురుతుంది.. క్షేత్రస్థాయిలో ఇది పార్టీకి ఏ విధమైన ఫలితాలను ఇస్తుంది.. అనేది వేచి చూడాలి.